

వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

# దేశానికే అన్నం పెడుతున్న తెలంగాణ

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

వేములపల్లి, అక్టోబర్ 7: దేశానికే అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం నుంచి చలిచీమలపాలెం వరకు రూ.40 లక్షలతో, ఆమనగల్లు నుంచి రావువారిగూడెం వరకు రూ.45 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ప్రతి ఎకరాకు సాగునీరంది సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. దాంతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు బియ్యాన్ని సరఫరా చేసే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందన్నారు. రైతులకు ఉచిత నిరంతర విద్యుత్, రైతుబంధుతో ఎకరానికి రూ.10వేల పంట పెట్టుబడి అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. లక్ష్మీదేవిగూడేన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధికి రూ.8 కోట్లను అందించామన్నారు. ఫలితంగానే గ్రామం అన్ని రంగాల్లో మెరుగైన స్థానంలో ఉందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అండగా నిలిచాయన్నారు. వృద్ధులకు రూ.2వేలు, వికలాంగులకు రూ.4 వేల పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. పేదలకు పక్కా ఇండ్లు అందించేందుకు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి అందించ డంతో పాటు గృహ లక్ష్మి ద్వారా ఇంటి జాగా ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచులు కృష్ణవేణి, నర్సిరెడ్డి, సల్కునూరు పీఏసీఎస్ చైర్మన్ స్పృధర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కృపాకర్‌రావు, ఉప సర్పంచ్ చెన్నబోయిన లక్ష్మి, నాయకులు పేరాల రమేశ్, పల్లా భిక్షం, చెరుకుపల్లి సుమన్, గంట సైదులు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

### తీరిన చివరి మజిలీ చింత

మిర్యాలగూడ రూరల్ : గతంలో ఒకరు చనిపోతే అతడి అంత్యక్రియలు చేసేందుకు స్థలంలేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేదని.. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతి గ్రామానికి, పట్టణానికి ఒకటి చొప్పున వైకుంఠధామాన్ని నిర్మించడంతో చివరి మజిలీ చింత తీరిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని 7వ వార్డు బాలాజీనగర్‌లో రూ. కోటి వ్యయంతో నిర్మించిన వైకుంఠ ధామాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం సీసీ రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరుగరు భార్గవ్, నాయకులు కుర్ర విష్ణు, కొమ్ము నాగలక్ష్మి, ఉదయభాస్కర్,
ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, వెంకన్న, భీమ్లానాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**WANTED**
★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

**వర్కర్స్ కావలెను**
నల్లగొండలోని మా కార్ డెకర్స్ షోరూంలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. వర్క్ నేర్పించి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥7075851073.
NLG-323431

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# దామరచర్లకు బీటీ కళ

- రూ.15.65 కోట్లతో మండల వ్యాప్తంగా బీటీరోడ్లు
- మారుమూల పల్లెలకు సైతం రోడ్డు సౌకర్యం

దామరచర్ల, అక్టోబర్ 7 : గతంలో దామరచర్ల మండలంలోని గ్రామాలకు సరైన రోడ్డు వసతి లేక ప్రజలు అవస్థలు పడేవారు. కానీ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కృషితో ప్రస్తుతం మారుమూల పల్లెలకు సైతం బీటీ రోడ్డు నిర్మించారు. దాంతో తమ కష్టాలు తీరాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



దామరచర్ల నుంచి సాత్‌తండా వరకు వేసిన తారురోడ్డు

### పల్లెలకు సైతం..

మండలంలోని తండాలు, పల్లెలు సైతం తారురోడ్లతో తళతళలాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరానికిగానూ రూ. 15.65 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం, రెన్యూవల్ చేసింది. మండలంలో ఎంఆర్‌ఆర్ గ్రాంట్ కింద రూ. 3.19 కోట్లతో 15.22 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టింది. ఇందులో కొండ్రపోల్ నుంచి లావూరి తండాకు రూ. 22.40 లక్షలతో, దామరచర్ల నుంచి తెట్టకుంట వరకు రూ.18 లక్షలు, నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధానరహదారి నుంచి ఇర్కిగూడెం వరకు రూ. 58 లక్షలు, నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారి నుంచి బాలాజీనగర్ వరకు రూ. 1.51 కోట్లతో 5.56 కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మించారు. ఎస్టీ ఎస్‌డీఎఫ్ నిధులతో గాంధీనగర్ నుంచి కల్లేపల్లి వరకు రూ. 90లక్షలతో, దిలావర్‌పూర్ నుంచి కొత్తపేట తండా వరకు రూ. 80 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. దాంతో పాటు ఆర్ అండ్‌బీ పరిధిలో దామరచర్ల నుంచి సాత్ తండా వరకు రూ. 6 కోట్లతో 10 కిలోమీటర్ల వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. బొత్తలపాలెం నుంచి తిమ్మాపురం, నర్సాపురం నుంచి రాజగట్టు వరకు రూ.3.13 కోట్లతో, దామరచర్ల నుంచి జాన్‌పహాడ్ మూసీ వంతెన వరకు రూ.1.63 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశారు.

### తగ్గిన దూరం..

ప్రస్తుతం మండలంలోని తండాలకు బీటీరోడ్లు నిర్మించడంతో ప్రయాణం సులువుగా మారింది. గతంలో రోడ్లు సరిగా లేక పోవడంతో మండల కేంద్రానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం వాచ్యాతండా నుంచి తెట్టకుంట, బెట్టతండా, కేశవాపూర్ గ్రామాలకు బీటీరోడ్డు సదుపాయం కలుగడంతో ఆయా తండాల వారు మండల కేంద్రానికి, మిర్యాలగూడకు వెళ్లేందుకు దూరాభారం తగ్గింది. దామరచర్ల నుంచి రాజగట్టు, నర్సాపురం, తిమ్మాపురం, కల్లేపల్లి, బొత్తలపాలెం, రాగడప తండాలకు వెసిన రోడ్లతో త్రిపురారం, మిర్యాలగూడ మండలాలకు సులువుగా వెళ్లవచ్చు. కొండ్రపోల్ నుంచి కేజేఆర్‌కాలనీ, దిలావర్‌పూర్ నుంచి అప్పలమ్మగూడెం, తుమ్మడం నుంచి మిర్యాలగూడ, నిడమనూరు మండలాలకు సులువుగా వెళ్లేందుకు వీలు కలిగింది.

### తీరిన సమస్య

పలు గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ప్రజల ఇబ్బందులు తీరాయి. దామరచర్ల నుంచి పవర్‌ప్లాంట్ మీదుగా సాత్‌తండా వరకు తారురోడ్డు వేయడంతో ప్రజలు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. పవర్‌ప్లాంట్‌కు నిత్యం భారీ వాహనాలు వెళ్తుండడం వల్ల రోడ్డు దెబ్బతిని దుమ్ము, గుంతలతో ప్రజలు అల్లాడిపోయారు. ప్రస్తుతం తారురోడ్డు వేయడంతో తమ ఇబ్బందులు తీరాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానలో
# గ్రహణ మొర్రి వైద్యశిబిరం

నీలగిరి, అక్టోబర్ 7 : నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో, ఆకార్ ఆశ ఆస్పత్రి, జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా గ్రహణం మొర్రి, కాలిన శరీర భాగాలు, వంకర పాదాలు ఉన్న పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన 75 మంది చిన్నారులకు స్కీనింగ్ చేయగా అందులో 39 మంది పిల్లలకు శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో ప్రోగామ్ అధికారి డాక్టర్ భరతేంద్ర స్వైన్, పిల్లల వైద్య నిపుణులు డా. కిరణ్‌కుమార్, పి. రమేశ్, రవీనా, డీఈఐసీ, ఆర్‌బీఎస్కే, ఎంసీహెచ్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా కేంద్ర వైద్యశాలలో గ్రహణమొర్రి చిన్నారులను పరిశీలిస్తున్న వైద్యులు

# తెలంగాణలో వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే నోముల భగత్

నందికొండ, అక్టోబర్ 7 : తెలంగాణలో వైద్యరంగానికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. నందికొండ హిల్ కాలనీ విజయవిహార్‌లో రెండు రోజుల పాటు జరుగనున్న ఫిజీషియన్ డాక్టర్ల రాష్ట్ర స్థాయి 7వ వార్షిక సమావేశాలను శనివారం ఆయన డాక్టర్లు రామ్మూర్తి, మాతృనాయక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే పరిశోధనలు, వాటి సారాంశం, రోగికి ఉపయోగపడే విధానలపై 100 మంది డాక్టర్లతో ఈ సదస్సు కొనసాగనున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో భవిష్యత్తులో రాష్ట్రం హెల్త్ హబ్‌గా మారనుందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిందని, ప్రతి సంవత్సరం 20 వేల మంది డాక్టర్ విద్యను పూర్తి చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ దవాఖానలపైన, వైద్యులపైన ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. వైద్య విద్య పూర్తి చేసిన తర్వాత వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందిచాలని కోరారు. తాను చిన్నతనం నుంచి ప్రభుత్వ దవాఖానలోనే వైద్యం చేయించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నందికొండ మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్న అనూషా శరత్‌రెడ్డి, డాక్టర్లు మధుసూదన్‌రెడ్డి, విజయమోహన్, రవీందర్‌రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, వేణుగోపాల్, సుధా, వైద్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణీ



త్రిపురారం : చెన్నాయిపాలెంలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ



తిరుమలగిరి(సాగర్) : -బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 7: బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన చీరెలను శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, ఎంపీఓ పద్మ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బిచ్చానాయక్, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**త్రిపురారం** : మండలంలోని చెన్నాయిపాలెం, అంజనపల్లి గ్రామాల్లో ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్ మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు నామ రాజు, అవిరెండ్ల వీరయ్య, నాయకులు పాల్గొన్నారు.

**దేవరకొండరూరల్** : మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో సర్పంచ్ అయ్యన్న బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి వెంటేశ్, రైతుసంఘం అధ్యక్షుడు పర్వతాలు, మాజీ సర్పంచ్ శ్రీను, దేవదానం పాల్గొన్నారు.

**నందికొండ** : బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కర్న బ్రహ్మానందరెడ్డి 5వ వార్డులో కౌన్సిలర్ రమేశ్‌జీతో కలిసి బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. 7వ వార్డులో కౌన్సిలర్ నిమ్మల ఇందిరాగౌడ్ చీరెలను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు రామకృష్ణ, మంగ్తానాయక్, నాగశిరీష, నాగరాణి పాల్గొన్నారు.